# 102 (New Syllabus) (I)

Total No. of Questions – 16
Total No. of Printed Pages - 4

Regd. No. | | | | | | | | | | |

**Part - II**
**TELUGU, Paper – I**
**(Second Language)**

**Time : 3 Hours]** **[Max. Marks : 100**

గమనిక : ప్రశ్నపత్రము ప్రకారం సమాధానాలను వరుస క్రమంలో రాయాలి.

I. ఈ క్రింది పద్యాలలో ఒక దానిని పాద భంగము లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి. **1 × 6 = 6**

(1) జను లెల్లంగడు - - - - - - - - వీక్షించుచున్"

(2) ఆపదలందు - - - - - - - - సజ్జనాళికిన్"

II. క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం రాయండి. **1 × 6 = 6**

(1) ప్రహ్లాదుని విద్యాభ్యాస వృత్తాంతాన్ని వివరించండి.

(2) జీవితంపై ఆశావహ దృక్పథాన్ని పెంచుకోవాల్సిందిగా అలిశెట్టి ప్రభాకర్ ఏ విధంగా సూచించారో వివరించండి ?

III. క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం రాయండి. **1 × 6 = 6**

(1) దారికి అడ్డంగా పులి వృత్తాంతాన్ని వివరించండి.

(2) తెలుగు భాష విశిష్టతను వివరించండి.

IV. క్రింది ప్రశ్నలలో రెండింటికి 15 పంక్తులలో సమాధానాలు రాయండి. **2 × 4 = 8**

(1) జడ్డాలో నాగమణి పడిన కష్టాలు వివరించండి.

(2) పల్లె బడి కథ లోని ఉపాధ్యాయుని పాత్ర వివరించండి.

(3) చదువుకునే వయసులో ఆనందం, విశ్వనాథం మధ్య ఉన్న స్నేహాన్ని చిత్రించండి.

(4) తల్లి ఆవును అమ్మడంతో రాముడి మనో వేదన తెలపండి.

www.sakshieducation.com

V. క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2 × 3 = 6

(1) చదువులలో మర్మమెల్ల చదివితి తండ్రీ !

(2) రేపు పూసే చిగురుకి సరికొత్త ఊపిరి.

(3) హాయి మీర నెమరు వేయు చుండె.

(4) సంఘ సంస్కరణ ప్రమాణ పతాక గాన్.

VI. క్రింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. 2 × 3 = 6

(1) విద్యా ప్రశస్తిని తెలపండి.

(2) కర్ణుని అవమానాన్ని దుర్యోధనుడు ఎట్లు తొలగించాడు ?

(3) సంక్రాంతికి వచ్చే సంపదలు ఏమిటి ?

(4) తోక చుక్కను గురజాడ భావించిన విధం తెల్పండి.

VII. క్రింది వానిలో రెండింటికి సమాధానాలు రాయండి. 2 × 3 = 6

(1) అత్తెసరు - జన నిరుక్తి గూర్చి వివరించండి.

(2) బసవ పురాణం కావ్యం గూర్చి సంక్షిప్తంగా తెల్పండి.

(3) ఆంధ్ర మహిళా సభను గూర్చి వివరించండి.

(4) నీతి చంద్రికను గూర్చి క్లుప్తముగా తెలపండి.

VIII. క్రింది వానిలో రెండింటికి సంక్షిప్తంగా సమాధానాలు రాయండి. 2 × 3 = 6

(1) నన్నయ్య కవితా గుణాలు.

(2) జాషువ రచనలు తెలపండి.

(3) అందె వేంకట రాజం గారి రచనలు పురస్కారాలు తెలపండి.

(4) పరవస్తు చిన్నయ సూరి రచనలను పేర్కొనండి.

IX. క్రింది లేఖలలో ఒక దానికి జవాబు రాయండి. 1 × 5 = 5

(1) మీ కళాశాల ప్రధానాచార్యులు గారికి సెలవు గూర్చి విజ్ఞప్తి చేస్తూ లేఖ రాయండి.

(2) విద్యుత్ కోత సమస్యను గూర్చి సంబంధిత అధికారికి లేఖ రాయండి.

X. క్రింది పదాలలో నాల్గింటికి విడదీసి సంధి పేరు, సూత్రం రాయండి. 4 × 3 = 12

| | |
|---|---|
| (1) పట్టణమందు | (2) నిశ్చితార్థము |
| (3) పరమేశ్వరుడు | (4) ఏమని |
| (5) పాండవుల్ సనిరి | (6) అభ్యుదయము |
| (7) రామయ్య | (8) భువనైక |

www.sakshieducation.com

XI. క్రింది పదాలలో నాల్గింటికి విగ్రహ వాక్యాలు రాసి, సమాసాల పేర్లు రాయండి. $4 \times 2 = 8$

(1) కోటి విద్యలు (2) సహజ గుణము

(3) పద్మాక్షుడు (4) అజ్ఞానుడు

(5) తల్లిదండ్రులు (6) హిమాద్రి

(7) ప్రేమబంధం (8) విద్యాధనము

XII. క్రింది అంశాలలో ఒకదాని గూర్చి సాధారణ వ్యాసం రాయండి. $1 \times 5 = 5$

(1) దేశభక్తి

(2) లలిత కళలు

(3) మాతృభాష - తెలుగు

XIII. క్రింది ఆంగ్ల వాక్యాలను తెలుగు లోనికి అనువదించండి. $5 \times 1 = 5$

(1) My brother bought ten Telugu books at the book fair.

(2) Smt. Pratibha Patel was the First Woman President of India.

(3) Never try to board a running bus.

(4) Take care of your Health.

(5) Writing was known in India over 4000 years ago.

XIV. క్రింది వ్యాసాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. $5 \times 1 = 5$

పేరడీ : ఏదైనా ఒక పద్యాన్ని, కవితని లేదా కావ్యాన్ని అధిక్షేపిస్తూ హేళనగా హాస్యంతో తిరిగి రాయడాన్ని పేరడీ అంటారు. పరిహాస దృష్టి ప్రధానంగా ఉండాలి. తెలుగులో వినుకొండ వల్లభ రాయుడు వ్రాసిన క్రీడాభిరామంలో మొదటిసారిగా పేరడీ లక్షణాలు కనిపిస్తాయి. కాకతీయుల నాటి ఏకశిలా నగరంలోని సమస్త పౌర జీవితాన్ని 'సెల్యులాయిడ్' పై చూపిన హాస్య, అధిక్షేప సాంఘిక కావ్యం - క్రీడాభిరామం. ఇది తెలుగులో తొలి కల్పిత కావ్యం కూడా. కాసల్నాటి గోవింద మంచన శర్మ, టిట్టిభ సెట్టి అనే ఇద్దరు యువ మిత్రులు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఓరుగల్లు నగరంలో చూసిన వింతలు, విశేషాలు, వినోదాలను సుందరంగా చిత్రించిన కావ్యం.

ప్రశ్నలు :

(1) దేనిని పేరడీ అని అంటారు ?

(2) తెలుగులో మొదటగా ఏ గ్రంథంలో పేరడీ లక్షణాలు కనిపిస్తాయి.

(3) క్రీడాభిరామాన్ని రచించింది ఎవరు ?

(4) ఏ నగరానికి చెందిన పౌర జీవితం క్రీడాభిరామంలో వర్ణించారు ?

(5) తెలుగులో తొలి కల్పిత కావ్యం ఏది ?

www.sakshieducation.com

XV. క్రింది వానిలో <u>ఐదింటికి</u> ఏక పద/వాక్య సమాధానం రాయండి. 5 × 1 = 5

(1) కర్ణుడు ఏ రాజ్యానికి అధిపతి ?

(2) విష్ణు భక్తి లేనివాడు ఎవరితో సమానం ?

(3) సుఖ దు:ఖాలను దరికి రానీయని వాడు ఎవరు ?

(4) గురజాడకు శాశ్వత కీర్తిని తెచ్చిన నాటకం ఏది ?

(5) జాషువాకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించిన గ్రంథం ఏది ?

(6) శుక్రాచార్యుని కుమారుల పేర్లు రాయండి.

(7) దేశ భాషలందు తెలుగు లెస్స అన్నదెవరు ?

(8) నవ యుగ వైతాళికుడు ఎవరు ?

XVI. క్రింది వాటిలో <u>ఐదింటికి</u> ఏకపద/వాక్య సమాధానం రాయండి. 5 × 1 = 5

(1) కపోతరాజు పేరేమి ?

(2) అన్ని యిడుములకు కారణ మేమిటి ?

(3) గృహలక్ష్మీ స్వర్ణపతకం, వరలక్ష్మమ్మ వ్రాసిన ఏ వ్యాసానికి వచ్చింది ?

(4) తంజావూరులోని గ్రంథాలయం పేరేమి ?

(5) పాల్కురికి సోమన తల్లి దండ్రులెవరు ?

(6) శతపత్రం - ఏ ప్రక్రియకు చెందిన గ్రంథం ?

(7) నారద సింహాచలం ఏ పదం నుంచి వచ్చింది ?

(8) ఆంధ్రుడా అనే గేయాన్ని రాసిందెవరు ?

www.sakshieducation.com